విశాలాంధ్ర ప్రాంతీయం
గుంటూరు, బాపట్ల, పల్నాడు

భోగి మంటల్లో చీకటి జీఓ ప్రతుల దహనం

జిల్లావ్యాప్తంగా సీపీఐ, విపక్షాల నిరసనలు

విశాలాంధ్ర-గుంటూరు : ప్రతిపక్షాల గొంతు నొక్కడానికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీఓ నెం.1ని రద్దు చేయాల్సిందేనని సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి డిమాండ్ చేశారు. సీపీఐ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా స్థానిక శారదాకాలనీ 50వ డివిజ న్‌లో శనివారం భోగిమంటల్లో జీఓ నెం.1 ప్రతులను తగులబెట్టారు. ఈ సందర్భంగా కోట మాల్యాద్రి మాట్లాడుతూ బ్రిటీష్ కాలం నాటి 1861 పోలీస్ యాక్ట్‌ను తిరగదోడి జీఓ నెం.1గా జగన్‌మోహన్ రెడ్డి నూతన సంవత్సరం కానుకగా ప్రజలకు ఇవ్వడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వంపై వస్తున్న ప్రజా వ్యతిరేకతను అణగదొక్కటానికి ఈ జీఓను తీసుకువచ్చిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ కోర్టులో పిల్ వేయడం దానికి హైకోర్టు 23 వరకు స్టే విధించడాన్ని స్వాగతిస్తున్నామని అన్నారు. జీఓను పూర్తిగా రద్దు చేసే వరకు సీపీఐ ఇతర రాజకీయ పార్టీలను కలుపుకొని పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి మనసు మార్చుకొని జీఓను వెంటనే రద్దు చేయాలని, లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళనకు శ్రీకారం చుడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నగర కమిటీ సభ్యులు జి.సురేష్ బాబు, రావుల అంజిబాబు, 50వ డివిజన్ కార్యదర్శి దండు రవీంద్రబాబు, రమణ, లక్ష్మయ్య, దాసు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా 17వ డివిజన్ చాకలిగుంటలో జరిగిన కార్యక్రమంలో సీపీఐ శ్రేణులు జీఓ నెం.1ను దగ్ధం చేశారు.

అశోకనగర్ శాఖ ఆధ్వర్యంలో: రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన జీఓ నెం.1ను

రద్దు చేయాలని అశోకనగర్ సీపీఐ శాఖ ఆధ్వర్యంలో భోగిమంటల్లో జీఓ కాపీలను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సీపీఐ నగర నాయ కులు ఆకిటి అరుణ్‌కుమార్ మాట్లాడుతూ ర్యాలీలు, సభలు, ధర్నాలు జరగకూడదని ఒక మోసపూరిత మైన ఉద్దేశంతో ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి తీసుకొచ్చిన జీఓ ప్రజా స్వేచ్ఛకు గొడ్డలిపెట్టుగా మారిందని, తక్షణమే శాశ్వతంగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అశోక్ నగర్ శాఖ కార్యదర్శి రామచంద్రుడు, మాధగోని సత్తయ్య, శివకుమార్, ఓలేటి సుశీల, స్వాతి పాల్గొన్నారు.

పాతగుంటూరులో: రాష్ట్ర ప్రభుత్వం జీఓ నెం.1ని జారీ చేసి ప్రతిపక్షాల గొంతునొక్కేలా వ్యవహరిస్తోందని సీపీఐ, సీపీఎం, టీడీపీ, జనసేన నాయకులు విమర్శించారు. శనివారం పాత గుంటూరు బాలాజీ నగర్లో రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో జీఓ నెం.1 రద్దు చేయాలని కోరుతూ జీఓ కాపీలను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కమిటీ సభ్యురాలు లక్కా అరుణ, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు జంగాల చైతన్య, జనసేన 3వ డివిజన్ అధ్యక్షులు మాదాసు శేఖర్, టీడీపీ 8వ డివిజన్ అధ్యక్షులు

జశ్వంత్‌లు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ 8వ డివిజన్ ప్రెసిడెంట్ కట్టా శ్రీను, టీడీపీ నాయ కులు ఎస్ఎంఎస్ ఇలాహి, జనసేన 8వ డివిజన్ అధ్యక్షులు జడ సురేష్, సీపీఎం పాత గుంటూరు శాఖ కార్యదర్శి కార్తీక్, నాయకులు చింతల శ్రీను, తాడిబోయిన శ్రీనివాసరావు, కె.అజయ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

పెదకాకాని: వాక్ స్వాతంత్రాన్ని ప్రశ్నించే హక్కును కాల రాసే దురుద్దేశంతో రోడ్లపై మీటింగ్ పెట్టరాదని రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన జీవో నెంబరు ఒకటిని శాశ్వతంగా రద్దు చేయాలని పెదకాకాని సీపీఐ ఆధ్వర్యంలో భోగిమంటల్లో జీవో పత్రులను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో పొన్నూరు నియోజకవర్గ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో మోసపూరిత ఉద్దేశంతో తెచ్చిన జీఓ నెంబర్1 ప్రజా స్వేచ్ఛకు గొడ్డలిపెట్టుగా మారిందన్నారు. రాజ్యాంగ స్ఫూర్తికి తూట్లు పొడిచే విధంగా ఉన్న ఈ జీవోను శాశ్వతంగా రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వెనిగండ్ల గ్రామ కార్యదర్శి బుల్ల బాబురావు, మహిళా కార్యదర్శి రెంటాల కుమారి, టి శేషగిరిరావు, రామిశెట్టి శ్రీనివాసరావు , నాదు సత్యనారా యణ, మోజేష్, బాబు, గోపి, సుబ్బారావు, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

ఫిరంగిపురం: రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల తీసుకొచ్చిన ప్రజా వ్యతిరేక నిరంకుశ జీవో నెంబర్1 ప్రతులను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సంక్రాంతిని పురస్కరించుకొని శని వారం మండల కేంద్రంలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద భోగి మంటల్లో మండల టీడీపీ నాయకులు

జీవో ప్రతులను దగ్ధం చేశారు. కార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు మండవ నర్సింహారావు, అప్పారావు, బాబు, నాగరాజు, బంధనాధం సతీష్‌బాబు, శేషు, మాబు మేస్త్రి, తెనాలి రాజు, తలకోల మరియన్న, రాజశేఖర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

గుంటూరు కార్పొరేషన్: భోగి పండుగ సందర్భంగా రాష్ట్రంలో సైకో పరిపాలన పోవాలి.. సైకిల్ పరిపాలన రావాలని జిల్లా టీడీపీ అధ్యక్షులు తెనాలి శ్రావణ్ కుమార్, పశ్చిమ ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర, తూర్పు ఇంచార్జి నసీర్ అహ్మద్, నగర పార్టీ అధ్యక్షుడు డేగల ప్రభాకర్ ప్రభుత్వ ప్రజావ్యతిరేక జీవో నెం1 ప్రతులను భోగి మంటల్లో వేసి దహనం చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడుకి వస్తున్న ప్రజాధారణ, లక్షల మంది ప్రజలను చూసి భయాందోళనకు గురై వైసీపీ ప్రభుత్వం ఈ చీకటి జీవోను తీసుకురావడం జగన్ రెడ్డి నియంత పాలనకు అద్దం పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయ కులు దాసరి రాజామాస్టారు, మద్దిరాల ఇమ్మానుయేల్, మానుకొండ శివప్రసాద్, కనపర్తి శ్రీనివాసరావు, కంచర్ల శివరామయ్య, కొమ్మినేని కోటేశ్వరరావు, ఈరంటి వరప్రసాద్ బాబు, ధారపనేని నరేంద్ర, గోళ్ళ ప్రభాకర్, దామచర్ల శ్రీనివాసరావు, కల్లూరి శ్రీనివాసరావు, మేళం సైదయ్య తదితరులు పాల్గొన్నారు.

మంగళగిరి : ప్రజా స్వేచ్ఛ, రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీఓ నెం.1ని రద్దు చేయాలని సీపీఐ ఆధ్వర్యంలో భోగి మంటల్లో జీఓ ప్రతులను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా మంగళగిరి సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో ఏవిధమైనటువంటి ర్యాలీలు, సభలు, ధర్నాలు జరగకూడదని ఒక మోసపూరితమైనటువంటి ఉద్దేశంతో ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి తీసుకొచ్చినటువంటి జీఓ నెం.1 ప్రజా స్వేచ్ఛకు గొడ్డ లిపెట్టుగా మారిందన్నారు. ప్రజా సమస్యలను ప్రభుత్వ అధికారులకు, ప్రభుత్వానికి చేరవేయడంలో ఈ విధమైన కార్యక్రమాలు ప్రజాస్వామ్యంలో భాగమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి జాలాది జాన్ బాబు, ఏఐటీయూసీ నాయకులు చిన్ని సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పొన్నూరు : ప్రజా స్వేచ్ఛకు, రాజ్యాంగానికి విరుద్ధంగా రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ వన్ ప్రతులను శనివారం పొన్నూరు పట్టణంలో జరిగిన భోగి పండుగ సందర్భంగా భోగి మంటలలో దగ్ధం చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రజా నాట్య మండలి గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆరేటి రామారావు, మహేష్, నీరజ్, గణేష్ పాల్గొన్నారు.

తాడేపల్లి : టీడీపీ మండల కమిటీ ఆధ్వర్యంలో జీఓ నెం.1ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ జీఓ ప్రతులను కుంచనపల్లి టీడీపీ కార్యాలయం వద్ద దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు అమరా సుబ్బారావు, కుంచనపల్లి గ్రామ ప్రధాన కార్యదర్శి బిరుదుగడ్డ రమేష్, మంగళగిరి నియోజకవర్గ తెలుగు రైతు కార్యదర్శి కొలంటి మహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

గుంటూరు కార్పొరేషన్: పతియేటా జాబు క్యాలెండర్, మెగా డీఎస్సీలు ఇస్తామని హామీలిచ్చి నిరుద్యోగులను మోసం చేయటాన్ని నిరసిస్తూ, ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన నల్లం చట్టం జీవో నెం.1 ప్రతులను, సీఐడీ పెట్టిన అక్రమ కేసుల ఎఫ్ఐఆర్ కాపీలను జిల్లా తెలుగుయువత అధ్యక్షుడు రావిపాటి సాయికృష్ణ ఆధ్వర్యంలో స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని అన్నమయ్య పార్కు వద్ద బోగీ మంటల్లో వేసి దహనం చేశారు. ఈ సందర్భంగా సాయి కృష్ణ మాట్లాడుతూ ప్రజాస్వామ్య హక్కులను హరించే జీవో నంబరు ఒకటి, కార్యకర్తలపైన పెట్టిన అక్రమ కేసులు ఖాళీ జాబు క్యాలెండర్లు చెత్త బుట్టలో వేసే పనికిరాని అంశాలని ఆగ్రహం వ్యక్తం చేసారు. అధికారంలోకి రాగానే రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 2.30 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తాం ఉద్యోగాల విప్లవం తీసుకొస్తామని ప్రగల్భాలు పలికిన ముఖ్యమంత్రి అధికారంలోకి వచ్చి నాలుగేళ్లు గడుస్తున్నా నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు కళ్ళం రాజశేఖర్ రెడ్డి, రాష్ట్ర తెలుగుయువత ఉపాధ్యక్షులు షేక్ ఫిరోజ్, 38వ డివిజన్ అధ్యక్షులు మానం శ్రీనివాస్, ఐటీడీపీ రాష్ట్ర కార్యదర్శి పంచుమర్తి శేషు, కొల్లిమర్ల రాము,గుత్తికొండ కిరణ్, చెరుకుపల్లి నాగరాజు, మన్నెం శ్రీనివాసరావు, లామ్ నవమి, తదితరులు పాల్గొన్నారు.

గుంటూరు కార్పొరేషన్: పశ్చిమ నియోజకవర్గం టీడీపీ కార్యాలయం నందు ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర(నాని) ఆధ్వర్యంలో సంక్రాతి సంబరాలలో భాగంగా శనివారం భోగి మంటలు వేశారు. ఈ సందర్భంగా సైకో ప్రభుత్వం తీసుకొచ్చిన చీకటి జీవో నెం.1 కాపీలని భోగి మంటల్లో వేసి తగలబెట్టి, సైకో పోవాలి సైకిల్ రావాలి అని నినాదాలు చేసారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మానుకొండ శివప్రసాద్, కనపర్తి శ్రీనివాసరావు, కార్పొరేటర్లు కొమ్మినేని కోటేశ్వరావు, ఈరంటి వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నగర ప్రజలకు మేయర్, కమిషనర్ శుభాకాంక్షలు

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: గుంటూరు నగర ప్రజలకు నగర మేయర్ కావటి శివ నాగ మనోహర్ నాయుడు, కమీషనర్ కీర్తి చేకూరి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. నగర ప్రజలందరూ సంక్రాంతి పండుగని భోగభాగ్యాలతో, సుఖ సంతోషాలతో, కుటుంబ సభ్యులందరితో కలిసి జరుపుకోవాలన్నారు. ప్రజలకు మంచి జరగాలని, అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ భగవంతుని ప్రార్ధిస్తున్నామన్నారు.

ఎస్పీ, కలెక్టర్ నుంచి అవార్డు అందుకున్న మహిళ కార్యదర్శి

విశాలాంధ్ర - పిట్టలవాని పాలెం : బాపట్ల జిల్లా ఎస్పీ కార్యాలయం నందు గురువారం నిర్వహించిన సంక్రాంతి సంబరాల్లో భాగంగా పోలీసు సిబ్బందులకు పలు కార్యక్రమాలు, ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీల్లో చందోలు పోలీస్ స్టేషన్ పరిధిలోని సచివాలయంలో మహిళ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న కుంచల శివమ్మ పాల్గొని బాపట్ల ఎస్పీ వకుల్ జిందాల్, జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ చేతుల మీదుగా మూడో బహుమతి అందుకున్నారు. ఈ సందర్భంగా ఆమెను చందోలు ఎస్ఐ రాజశేఖర్, పోలీస్ సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

ఆరోగ్య కేంద్రం సిబ్బందికి అభినందనలు

విశాలాంధ్ర - పిట్టలవాని పాలెం : మండల పరిధిలోని చందోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రాత్రి 3 గంటలకు సురక్షిత కాన్పు చేసిన ఆరోగ్య సిబ్బందికి చందోలు ఆదర్శ గ్రామాభ్యుదయ కమిటీ సభ్యులు కమిటీ ప్రెసిడెంట్ స్థలదాత ముస్తఫా బేగ్, కమిటీ ట్రెజరర్ మస్తాన్ బేగ్, రియాజ్ శుక్రవారం శుభాకాంక్షలు తెలిపారు. ఇప్పటి వరకు నాలుగు సాధారణ కాన్పులు విజయవంతంగా జరిపిన ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బందికి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని రోగులకు పండ్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో డా.లీలాకాంత్, ఏపీహెచ్ఈఓ కె.నాగేశ్వరరావు, ఏపీహెచ్ఈఓ టీ.సాంబయ్య, పిహెచ్ఎన్ పి.రూతమ్మ సిబ్బంది పాల్గొన్నారు.

స్టూడెంట్ చాంఫియన్‌షిప్ విజేతలను వెల్లడించిన లీడ్

గుంటూరు: ఆంధ్రప్రదేశ్‌లోని ప్రజ్ఞ ఇన్నోవేటివ్ స్కూల్‌కు చెందిన నవ్య పీజె హిమవర్షను లీడ్ చాంఫియన్‌షిప్ 2022 కోడింగ్ చాంప్స్ సీనియర్ విభాగంలో విజేతగా ఎన్నుకున్నారు. స్కూల్ ఎడ్‌టెక్ కంపెనీ లీడ్, తమ లీడ్ చాంఫియన్‌షిప్ 2022 విజేతలను వెల్లడించింది. లీడ్ పవర్డ్ స్కూల్ విద్యార్థుల కోసం ప్రత్యేకమైన, జాతీయ స్థాయి వేదిక ఇది. లీడ్ చాంఫియన్‌షిప్ 2022 ను భారతదేశ వ్యాప్తంగా 3000కు లీడ్ భాగస్వామ్య స్కూల్స్‌లోని 1.2 మిలియన్‌ల 9వ తరగతి లోపు ప్రీ ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు నిర్వహించారు. లీడ్ చాంఫియన్‌షిప్ 2022 విజేతల వివరాలు తమ వెబ్ సైట్‌లో వివరాలను ఉంచింది.

కనుల పండువగా సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర-ఫిరంగిపురం: మండలంలో సంక్రాంతి సంబరాలు శనివారం కనుల పండువగా జరిగాయి. గొల్లపాలెం గ్రామంలో ఎక్స్రైజ్ దాసరి బాలయ్య తన నివాసం వద్ద కులమతాలకు అతీతంగా అందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుతూ ప్రజలతో నాయకులతో మమేకమై కేక్ కట్ చేశారు. వివిధ రకాల పాటలతో, సంగీత వాయిద్యాలతో, సరదా కోడి పందాలు, చిన్నారుల డాన్స్‌లతో గ్రామంలో అందరిని అలరింపజేశారు. అనంతరం మండల, గ్రామ ప్రజలకు బాలయ్య సంక్రాంతి సుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమాల్లో వైకాపా వైస్ ఎంపీపీ గుమ్మడి చంద్రం, సర్పంచ్ దాసరి మెల్కియా, తదితర నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

రెంటాలలో ముగ్గుల పోటీలు

విశాలాంధ్ర-రెంటచింతల: భోగి సందర్భంగా మండలంలోని రెంటాలలో ముగ్గుల పోటీలు ఏర్పాటు చేశారు. 22 మంది మహిళలు రంగవల్లులను అందంగా తీర్చిదిద్దారు. విజేతలైన ఎం.లక్ష్మీకుమారి, జె. సుమతి, ఎస్ సీతా, ఎస్.లక్ష్మీమనీషా వెన్నా సంధ్యలకు టీవీ, టేబుల్, గ్యాస్టవ్, గ్రైండర్, కుక్కర్‌లను ఇగుటూరి సత్యనారాయణరెడ్డి, పేరం నరేంద్రారెడ్డి, నవులూరి క్రాంతికుమార్రెడ్డి, నవులూరి కోటిరెడ్డి అందజేశారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ నవులూరి భాస్కరరెడ్డి, చెన్నకేశవ స్వామి దేవస్థానం ఛైర్మన్ నవులూరి రంగారెడ్డి, నవులూరి అశోక్ రెడ్డి, పలువురు నేతలు పాల్గొన్నారు.

ఘనంగా భోగి సంబరాలు

విశాలాంధ్ర-పిడుగురాళ్ల: పట్టణంలోని మున్సిపల్ ఆఫీసు వద్ద గల ఆదిత్య అపార్ట్మెంట్లో భోగి పండుగ ఘనంగా నిర్వహించారు. తెల్లవారుఝామునే చిన్న పెద్ద అంత కలసి సాంప్రదాయ పద్ధతిలో భోగిమంటలు వేసి ఆటపాటలతో నృత్యం చేశారు. అనంతరం పెద్దలు చిన్నపిల్లలకు భోగి, సంక్రాంతి యొక్క విశిష్టత గురించి వివరించారు.

హరిదాసు వేషధారణలో చిన గోవిందసూరి



విశాలాంధ్ర-దుర్గి: మండల కేంద్రమైన దుర్గిలో శనివారం జరిగిన సంక్రాంతి సంబరాల్లో దుర్గికి చెందిన కేశవపట్నం చినగోవింద సూరి హరిదాసు వేషధారణలో పాల్గొని చూపరులను ఆలరించారు. ఈ సందర్భంగా చిన గోవిందసూరిని యార్డు ఛైర్మన్ వెలిదండి గోపాల్, ఎంపీటీసీ కటకం గోపాల్, పెద్దలు కటకం చినవెంకటయ్యలు శాలువాతో సన్మానించారు. ముగ్గులు పోటీలను ఎస్సై. వెంకటరమణ ప్రారంభించారు. బ్రహ్మణ విధిలో జరుగుతున్న ముగ్గుల పోటీల్లో మహిళలు ఉత్సాహంగా పాల్గొని తమతమ నైపుణ్యతను ప్రదర్శంచారు.

కౌలు రైతు ఆత్మహత్య

విశాలాంధ్ర-ఫిరంగిపురం: అప్పులు బాధ తాళలేక కౌలు రైతు మృతి చెందిన సంఘటన. బంధువుల వివరాల ప్రకారం మండలంలోని కండ్రిక గ్రామానికి చెందిన వేజెండ్ల సాంబశివరావు(35) వ్యవసాయ కూలీ పనులు చేసుకొని కుటుంబంతో జీవిస్తున్నాడు. ఇదే గ్రామానికి చెందిన వేజెండ్ల శివనాగేశ్వరి వద్ద నుంచి 3 ఎకరాలు, కొండ మూడి స్వామి నుంచి 3 ఎకరాల పొలాన్ని కౌలుకు తీసుకొని ప్రత్తి, మిరప పంటలు వేశాడు. పంటలకు పెట్టుబడి పెట్టి రూ.9లక్షల వరకు అప్పులు చేశాడు. తీరా పంటలు చేతికి రాకపోవడంతో అప్పులు తీర్చలేనని ఇంటివద్ద గడ్డి మందు సేవించారు. తల్లి మంగమ్మ గమనించి వైద్యం కోసం 108 ద్వారా గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ శనివారం ఉదయం మృతి చెందినట్టు వైద్యులు తెలిపారు. మృతుడు తల్లి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతునికి కుమారుడు ప్రవీణ్, కుమార్తె త్రివేణి ఉన్నారు.

ఉత్సాహంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

విశాలాంధ్ర-పెదనందిపాడు : పెద నందిపాడు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశా లలో 1987-92 విద్యా సంవత్స రాలలో ఇంటర్మీడియట్, బీఎస్సీ చదివిన సైన్స్ విద్యార్థుల పూర్వ విద్యార్థుల సమ్మేళనం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సెక్రటరీ, కరస్పాండెంట్ లావు రత్తయ్య మాట్లాడుతూ ఇలాంటి ఆత్మీయ సమ్మేళనం వల్ల మానసిక ఉల్లాసం, స్నేహభావం పెరుగుతుందని, ఆరోగ్యంగా ఎక్కువకాలం జీవించడానికి దోహదపడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా గురువులను ఘనంగా సన్మానించారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకొని యోగక్షేమాలు తెలుసుకున్నారు. కళాశాల అధ్యక్షులు కాళహస్తి సత్యనారాయణ, సెక్రటరీ, కరస్పాండెంట్ లావు రత్తయ్య, ప్రిన్సిపాల్ జి.వీరరాఘవయ్య, ఫిజికల్ డైరెక్టర్ పాతూరి శ్రీనివాస్, అధ్యాపకులు ఈశ్వరరావు, వెంకట్రావు, శ్రీధర్, ద్వారకమని తదితరులను శాలువాలు, మెమొంటోలు, పూలదండలతో ఘనంగా సన్మానించారు. పూర్వ విద్యార్థుల సంఘం నిర్వాహకులు సిహెచ్ సత్యనారాయణ, మామిడికాయ రవీంద్రబాబు, గేరా మోహనరావు, కె.వెంకటరత్నం, మద్దూరి శ్రీనివాసరావు, సాబీర్, విజయలక్ష్మి, మాధవి, సమత తదితరులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

తెనాలిలో భోగి వేడుకలు

విశాలాంధ్ర-తెనాలి : పట్టణంలో ఆర్యవైశ్య సంఘం, ఆధ్యాత్మిక-సేవా కమిటీ ఆర్యవైశ్య మహిళా సంఘాల ఆధ్వర్యంలో శనివారం భోగి వేడుకలు నిర్వహించారు. బోస్ రోడ్డులోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో భోగి పండుగ నాడు సాంప్రదాయబద్ధంగా చిన్నారులకు భోగి పండ్ల కార్యక్రమం, వేద ఆశీర్వచనము నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెనాలి పట్టణ ఆర్యవైశ్య సంఘాల కోఆర్డినేటర్ మద్దాల శేషాచలం విచ్చేసి చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమాన్ని తెనాలి పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు భాస్కరుని శ్రీనివాసరావు, ఆధ్యాత్మిక- సేవా కమిటీ చైర్మన్ చుండూరు శివప్రసాద్, మహిళా సంఘం అధ్యక్షురాలు కొండవీటి లక్ష్మీ పద్మావతి నిర్వహించారు. 150 మంది పైగా చిన్నారులు విచ్చేసి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు. ఈ కార్యక్రమంలో ఆతుకూరి పూర్ణ చంద్రరావు, తూనుగుంట్ల సుబ్బారావు, రమణ, వెచ్చా నాగరాజారావు, మాదాల పూర్ణ, గట్టా వెంకట నాగేశ్వరరావు, అచ్యుత సాంబశివరావు, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

జ్ఞాపకాలు పంచే పండుగ 'సంక్రాంతి'

విశాలాంధ్ర-గుంటూరు : తెలుగుదేశం పార్టీ నగర అధ్యక్షులు డేగల ప్రభాకర్ గుంటూరు నగర ప్రజలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. పల్లెల్లో సందళ్లు, సరదాలు, జ్ఞాపకాలు పంచే అతిపెద్ద పండుగ సంక్రాంతి అని, తెలుగువారందరూ పల్లె సీమలకు తరలే ఆత్మీయ పండుగని అన్నారు. ధనిక, పేద తారతమ్యాలు లేకుండా అన్ని వర్గాల ప్రజలు పండుగను సంతోషంగా జరుపుకుంటారని అన్నారు.

వైసీపీలో ఆధిపత్య పోరు

విశాలాంధ్ర-తాడికొండ : కొద్ది మాసాలుగా మండల వైసీపీలో ఆధిపత్య పోరు కొనసాగుతుంది. గ్రామాలలో నాయకులు మధ్య సఖ్యత కొరవడింది. ఎవరికి వారే యమునా తీరే అన్నట్టుగా వ్యవహరిస్తున్నారు. గ్రామాలలో నా మాట నెగ్గాలి అంటే నా మాటే నెగ్గాలని పంతాలకు వెళుతున్నారు. ఈ పరిస్థితి గ్రామ కార్యకర్తలకు తలనొప్పిగా మారింది. ప్రతి గ్రామంలో ఎమ్మెల్యే శ్రీదేవి నియోజకవర్గ అదనపు సమన్వయకర్త కత్తెర సురేష్ కుమార్ వర్గాలు ఉన్నాయి. కొందరు శ్రీదేవి నాయకత్వాన్ని బలపరుస్తుంటే మరికొందరు సురేష్ కుమార్ నాయకత్వాన్ని బలపరుస్తున్నారు. శ్రీదేవిపై అవినీతి ఆరోపణలు రావడంతో గతంలో మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్‌ను నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా నియమించారు. తదితర పరిణామాలు అనంతరం కత్తెర సురేష్ కుమార్‌ను అదనపు సమన్వయకర్తగా నియమించారు. నియోజకవర్గంలో పార్టీ ప్రతిష్ట దెబ్బ తినడంతో దానిని గాడిలో పెట్టేందుకు సురేష్ కుమారు రంగంలోకి దిగారు. నియోజకవర్గ కేంద్రమైన తాడికొండలో ఇటీవల తుళ్లూరు, తాడికొండ మండలాల సమన్వయకర్తల సమావేశాన్ని నిర్వహించారు. సమావేశం తీవ్రవాగ్వాదాలు రసాభాసగా సాగింది. వైసీపీ అధినాయకత్వం ఎదుట ఎమ్మెల్యే శ్రీదేవి తీరుపై ధ్వజమెత్తారు. శ్రీదేవి ప్రసంగాన్ని అడ్డుకున్నారు. గత కొద్ది రోజుల క్రితం తాడికొండ మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా ముక్కామల గ్రామానికి చెందిన చిమట పూర్ణచంద్రరావును నియమించారు. విషయం తెలుసుకున్న అసమ్మతి వర్గం తాడికొండ గాంధీ పార్క్‌లో ఈ నెల 12న సమావేశాన్ని నిర్వహించి ఎమ్మెల్యే తీరుపై ధ్వజమెత్తారు. పైసలు ఇచ్చిన వారికే పదవులు ఇస్తుందని ఎమ్మెల్యే శ్రీదేవిపై తీవ్ర ఆరోపణలు చేశారు. 13న మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా ఎన్నికైన పూర్ణచంద్రరావు ప్రమాణ స్వీకారం చేశారు. అదే సందర్భంలో పూర్ణచంద్రరావు నియామకాన్ని నిలిపివేస్తూ సంబంధిత అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ విషయాన్ని జీర్ణించుకోలేని శ్రీదేవి అనుచరులు శనివారం స్థానిక అడ్డరోడ్డు సెంటర్లో విలేకరుల సమావేశాన్ని నిర్వహించేందుకు సిద్ధపడ్డారు. విషయం తెలుసుకున్న వైసీపీ అధిష్టానం సమావేశాన్ని నిర్వహించొద్దని సంక్రాంతి అనంతరం మాట్లాడదామని కోరడంతో వారు శాంతించారు. నియోజకవర్గంలో శ్రీదేవి చెప్పినట్లు వినాలా లేకుంటే కత్తెర సురేష్ కుమార్ చెప్పినట్లు నడుచుకోవాలో అర్థం కాక కొందరు నాయకులు, కార్యకర్తలు తలలు పట్టుకుంటున్నారు. మండలంలో నాయకులు మధ్య ఆధిపత్య పోరు కొనసాగుతుంది.

ఉత్సాహంగా సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: గుంటూరు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ మునిసిపల్ కార్పొరేషన్ స్టేడియంలో జరుగుతున్న సంక్రాంతి సంబరాలు 3వ రోజు ఉత్సాహంతో అంబరాన్నంటాయి. శనివారం ఉదయం భోగి మంటలతో ప్రారంభమైన సంబరాల్లో చిన్నారులకు భోగి పండ్లు పోయడం, హరిదాసుల సందడి, గంగిరెద్దుల విన్యాసాలు, గాలిపటాలు, పావురాలను ఎగరవేయడం, డప్పుల దరువులతో అత్యంత ఉత్సాహపూరిత వాతావరణంలో సందడిగా జరిగాయి. మేయర్ కావటి శివనాగ మనోహర్ నాయుడు, ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ ఏసురత్నం, నగర కమిషనర్ కీర్తి చేకూరి దంపతులు నృత్యం చేస్తూ ప్రజల్లో ఉత్సాహాన్ని రెట్టింపు చేశారు. ఈ సందర్భంగా ఎంపి అయోధ్యరామిరెడ్డి మాట్లాడుతూ సంక్రాంతి అంటేనే తెలుగువారి ఇంట నూతన వెలుగులు, శోభను తెస్తుందన్నారు. రాష్ట్రంలో ప్రతి ఒక్కరూ సంక్రాంతి రోజులా ప్రతి రోజు సుఖసం తోషాలతో ఉండాలని కోరుకుంటున్నామని ఆకాంక్షిం చారు. మేయర్ మాట్లాడుతూ తెలుగు సంస్కృతికి ప్రతీకగా నిలిచే సంక్రాంతి పండుగ ద్వారా ప్రతి ఒక్కరికి నాటి సంప్రదాయాలను తెలియచేయడానికి సంక్రాంతి సంబరాలను నగరపాలక సంస్థ చేపట్టిం దన్నారు. ఎమ్మెల్సీ అప్పిరెడ్డి, ఎమ్మెల్యే మద్దాలి గిరిధర్, మార్కెట్ యార్డ్ చైర్మన్ చంద్రగిరి ఏసు రత్నంలు మాట్లాడుతూ నగర పాలక సంస్థ చేపట్టిన సంక్రాంతి సంబరాలు గ్రామీణ వాతావరణంలో పండుగ చేసుకున్న అనుభూతిని కల్గిస్తున్నాయన్నారు. కమిషనర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ నగరంలో ప్రతి ఒక్కరిని అలరించేలా సంక్రాంతి సంబరాలు జరుగుతున్నాయని, సంస్కృతీ సంప్రదాయాలు తెలియడానికి తల్లిదండ్రులు తమ పిల్లలకు సంక్రాంతి సంబరాలకు తీసుకురావాలని కోరారు. డిప్యూటీ మేయర్ షేక్ సజీల, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ బత్తుల దేవానంద్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణా మద్యం స్వాధీనం

విశాలాంధ్ర-మంగళగిరి: మంగళగిరి పట్టణంలోని కొత్తపేట బావి సెంటర్ సమీపంలో నాన్ డ్యూటీ (తెలంగాణా రాష్ట్రం) కు చెందిన మద్యంను ఎస్ఈబీ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. రాబడిన సమాచారం ప్రకారం నిఘా పెట్టిన ఎస్ఈబి పోలీసులు నేడు ఎస్సై మల్లిఖార్జునరావు ఆధ్వర్యంలో దాడి చేయగా కే కిరణ్ బాబు అనే వ్యక్తి నుంచి 30 మ్యాన్షన్ ఫుల్ లను ఒక సుజీకీ వాహనంను స్వాధీనం చేసుకున్నారు. వాటి విలువ సుమారు రూ.21,900లు ఉంటుంది అని ఎస్సై మల్లిఖార్జునరావు తెలిపారు. ఈ దాడులో హెడ్ కానిస్టేబుల్స్ పద్మజ, రజని, పిసిలు శ్రీనివాసరావు, రమేష్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

16న మానికొండ ముత్యాలరావు వర్ధంతి

విశాలాంధ్ర-తాడేపల్లి : భారత కమ్యూనిస్టు పార్టీ ముద్దుబిడ్డ అమరజీవి కామ్రేడ్ మానికొండ ముత్యాలరావు 42వ వర్ధంతి సభ ఈ నెల 16ఉదయం 10 గంటలకు తాడేపల్లి సీపీఐ కార్యాలయంలో జరుగుతుందని సీపీఐ తాడేపల్లి కార్యదర్శి కంచర్ల కాశయ్య, సహాయ కార్యదర్శి తుడిమెల్ల వెంకటయ్య శనివారం తెలిపారు. కావున సీపీఐ నాయకులు, కార్యకర్తలు పార్టీ సానుభూతిపరులు కామ్రేడ్ మానికొండ ముత్యాలరావు వర్ధంతి సభలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

BAPATLA COLLEGE OF PHARMACY :: BAPATLA
Affiliated to JNTU, Kakinada, Sponsored by Bapatla Education Society,
Bapatla-522101, A.P., Ph : 08643-223202, 224144, Email : bcp.principal@gmail.com

NOTIFICATION FOR B. PHARMACY ADMISSIONS UNDER CATEGORY "B" (NRI & NON NRI) AND VACANT CATEGORY "A" SEATS

Applications are invited from eligible candidates for admission into **I B. PHARMACY under 'B' category seats** for the academic year 2022-23. Application forms can be downloaded from **www.bcop.net** or collected from the college office from **17th to 22nd January, 2023.** Filled in applications along with the required enclosures shall be submitted at the college office on or before **22.01.2023 by 4 p.m.**
The interested eligible candidates can attend to spot admissions for vacant seats under category 'A' conducted at our college on **23.01.2023.** Admissions will be conducted as per the guidelines of APSCHE and Govt. orders.

Bapatla
Dt : 15-01-2023
Sd/- Manam Nageswara Rao, Secretary
Sd/- Muppalaneni Srinivasa Rao, President

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మాచర్ల వారి కోర్టులో
O.S NO : 385/2021

బిట్వీన్ :
షేక్ జానీ బేగం, భర్త గన్ సైదావలి, వయస్సు షుమారు 39 సంవత్సరములు, R/o. PWD కాలనీ, మాచర్ల, పల్నాడు జిల్లా - వాది.
వర్సెస్,
షేక్ గన్ సైదావలి తండ్రి జానీ, వయస్సు సుమారు 43 సంవత్సరములు, R/o డోర్ నెం.75-11-159-1A, అలీం హెూటల్ దగ్గర, భవానిపురం, విజయవాడ, కృష్ణాజిల్లా - ప్రతివాది.

పై దావాలో వాది అయిన షేక్ జానీ బేగం విడాకులు మంజూరు చేయమని కోరుచూ మాచర్ల ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో O.S NO : 385/2021 దావా దాఖలు చేసినందున, శ్రీ కోర్టువారు మీకు అనేకమార్లు నోటీసు జారీ చేసినప్పటికీ నోటీసు తీసికొనకుండా కాలయాపన చేయుచున్నందున **ది.6-2-2023వ** తేదీన మీ యొక్క హాజరు నిమిత్తం, ఫైనల్ గా వాయిదా వేసి యున్నందున సదరు తేదీ నాడు మీరు కోర్టు వారి ఎదుట స్వయంగా గాని వకీలు గారి ద్వారా కానీ మీ అభ్యంతరములు తెలియ జేయనియెడల మీ పరోక్షంలో దావా తీర్మానం చేయబడునని తెలియజేయడమైనది.
వాయిదా తేదీ. 6-2-2023.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
కె.కెనడి BA.BL న్యాయవాది,
మాచర్ల - 522426.

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి : గురజాల వారి కోర్టు నందు
E.A.97/2022 IN E.P.24/21
IN O.S. 102/2018

బిట్వీన్ :
కర్నాటి వుల్లారెడ్డి (died), కర్నాటి హనుమాయమ్మ వగైరా - పిటిషనర్లు/D.Hrs.
వర్సెస్,
1) వల్లభరాజు సత్యనారాయణ రాజు(died),
2) వల్లభరాజు రామకృష్ణ రాజు
3) వల్లభరాజు రామకోటమరాజు
- రెస్పాండెంట్స్/J.drs.

To,
వల్లభ రాజు రామకోటమరాజు, తండ్రి సత్యనారాయణ రాజు, హిందూ, 32 సంవత్సరములు, వ్యవసాయం, R/o. కాట్రపాడు గ్రామం, H/o మాదినపాడు, దాచేపల్లి మండలం, పల్నాడుజిల్లా.

పై నంబరు E.A నందు శ్రీ కోర్టు వారు మీకు నోటీసులు జారీ నిమిత్తం ఆర్డర్ వేయగా, మీకు ఎన్ని మార్లు నోటీసులు పంపినను, మీరు తీసుకోనందున మీకు ఈ ప్రకటన ద్వారా తెలియజేయునదేమనగా **ది.02-02-20 23వ తేదీన ఉదయం 10:30 గంటలకు** శ్రీ కోర్టు వారి ఎదుట స్వయంగా గాని వకీలు ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలను తెలియ జేయని ఎడల పై నెంబరు కేసు మీ పరోక్ష మందు తీర్మానించబడునని తెలియజేయ డమైనది.
వాయిదా తేదీ : 02-02-2023.
సి.హెచ్ రామిరెడ్డి, ఎస్. శ్యామలాదేవి
పిటిషనర్స్/D.Hrs తరపు న్యాయవాదులు,
సెల్ నెం.9441409796.

GENERAL NOTICE
IN THE COURT OF THE I ADDL. SENIOR CIVIL JUDGE :: GUNTUR
I.P.No.103 / 2022

Between :
Bolagani Venkata Siva Rao, S/o. Narayana Rao, aged about 53 years, Hindu, Business, R/o.Flat No.301, D.No.3-23-14, Vimaladevi Homes, 4th line, Ravindra Nagar, Pattabhi puram, Guntur. **- Petitioner**
and
(1) **Tadapaneni Srinivasa Rao, S/o. Kotaiah,** R/o. First Floor, LIG No.147, Housing Board Colony, Guntur, (2) **Smt. Gude Lakshmi Gayatri, W/o.Venkata Ramana Rao,** R/o.D.No. 4-5-60/13, Sai Baba Road, Chandramouli Nagar, Koritepadu, Guntur and (3) The Official Receiver, District Court Complex, Guntur. **- Respondents**

పై నెంబరు ఐ.పి.లోని పిటీషనర్ 1వ Respondent ను ఇన్సాల్వెంట్గా డిక్లేర్ చేసి 1వ Respondent 2వ Respondent పేరున రిజిష్టర్ చేసిన **విక్రయ దస్తావేజు నెం.12195/2022ను** రద్దు చేయమని కోరుతూ ఐ.పి.ని దాఖలు చేయగా సదరు పిటీషనుపై ఎవరికైనా అభ్యంతరములు ఉన్న యెడల తెలుపుకొనవలసినదిగా శ్రీ కోర్టువారు **ది.10-02-2023కి** వాయిదా వేసినారు. కావున వాయిదా రోజున **ఉదయం గం.10-30ని.లకు** పై కోర్టు వారి ఎదుట ఆక్షేపణలు ఉన్నవారు స్వయంగా కానీ వకీలుగారి ద్వారా కానీ హాజరై ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడును.
వాయిదా తేదీ : 10-02-2023.
B. Ramesh,
Advocate for Petitioner, Guntur,
Cell No:9000840043.

మరింత ప్రగతితో కూడిన మార్పు తేవాలి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : అన్నదాతల పండుగ 'సంక్రాంతి' పండుగ అని ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగువారందరికీ శనివారం అప్పిరెడ్డి సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అప్పిరెడ్డి మాట్లాడుతూ ప్రకృతి పరవశించి ప్రజలకు ఆహారోత్పత్తులు ప్రసాదించే పర్వదినమే సంక్రాంతి అన్నారు. మన సంస్కృతీ, సాంప్రదాయాలను ప్రతిబింబించే అచ్చ తెలుగు సంబరమని వివరించారు. ఈ మకర సంక్రాంతి ప్రతి ఒక్కరి జీవితాలలో ఆనందాల సిరులు తేవాలని, పండుగ సంబరాలతో తెలుగు లోగిళ్ళలో వెలుగుల సిరులు వెల్లివిరియాలని ఆకాంక్షించారు.

ఘనంగా భోగి వేడుకలు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : తూర్పు నియోజక వర్గంలో భోగి మండల వేడుకలు ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గంలోని 56వ డివిజన్ నెహ్రూనగర్‌లో కార్పొరేటర్ అయిశెట్టి కనకదుర్గ శ్రీనివాస్ ఆధ్వర్యంలో 'అయిశెట్టి సీతారామయ్య ఛారిటబుల్ ట్రస్ట్' వారి సౌజన్యంతో నిర్వహిస్తున్న సంక్రాంతి సంబరాల్లో భాగంగా శనివారం వేకుల జామున ఎమ్మెల్యే మహమ్మద్ ముస్తఫా భోగి వేడుకల్లో పాల్గొని భోగి మంటలు వెలిగించారు. ఈ సందర్భంగా అనంత పద్మనాభస్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. లాలాపేటలోని వెంకటేశ్వరస్వామి వారి దేవస్థానంలో నిర్వహించిన గోదాదేవి కళ్యాణోత్సవంలో కూడా ఎమ్మెల్యే ముస్తఫా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో లాలాపేట వెంకటేశ్వరస్వామి దేవస్థానం చైర్మన్ జయప్రకాష్‌రెడ్డి, పాలకమండలి సభ్యులు శ్రీనివాసరెడ్డి, కార్పొరేటర్ ఖాజామొహిద్దీన్ చిష్టి, వైసీపీ నాయకులు ఆదినారాయణరెడ్డి, పున్నారెడ్డి, అబ్దుల్ సలామ్, హుస్సేన్, ఉమా మహేశ్వరరావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

విశాలాంధ్ర-దుర్గి: జిల్లా పరిషత్ హైస్కూల్ దుర్గిలో 1978-79 సంవత్సరంలో చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ అపూర్వ సమ్మేళనం దుర్గి జిల్లా పరిషత్ హైస్కూల్ నందు శనివారం ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. ఈ కార్యక్రమం రిటైర్డ్ యంఇఓ శెట్టిపల్లి గోపాలరావు అధ్యక్షతన జరిగింది. విద్య వినయం విచక్షణ జ్ఞానాన్ని నేర్పించిన పూజ్యనీయగురుపుంగవులు శ్రీతిరాజు చక్రపాణి, సముద్రాల నాగ భూషణం ముఖ్య అతిధులుగా సన్మాన గ్రహీతలు ఈసమ్మేళనంనకు విచ్చేశారు. వైద్య రంగంలో, విద్యారంగంలో వ్యాపారరంగం లో పలురంగాలలో ప్రముఖ నిపుణులుగా పేర్గాంచిన తమ విద్యార్థులను గురువులు అభినందించి ఆశీర్వదించారు. ప్రముఖ న్యూరాలజిస్ట్ డాక్టర్ ఎన్.వి.సుందరాచారి, హైస్కూల్ హెచ్‌యం మల్లిఖార్జునరావులను దుశ్శాలువలతో పూలమాలలతో ఘనంగా సన్మానించారు. మునుగోటి వెంకటేశ్వర్లు, బచ్చు చెన్న కేశవ రావు పాండు రంగారావు, మధుసూధనరావు, వెలిదండి గోపాల్, నాగరాజ కుమారి, పద్మ రామకోటయ్య తదితరులు సహకరించారు.

విశాలాంధ్ర క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-రెంటచింతల: నూతన సంవత్సరం 2023లో ప్రజలకు మంచి రోజులు రావాలని ప్రభుత్వ విప్, పల్నాడు జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి కోరారు. శనివారం విశాలాంధ్ర దినపత్రిక నూతన సంవత్సరం క్యాలెండర్ను ఎమ్మెల్యేతో పాటు, పార్టీ రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకటరామిరెడ్డి, వైఎస్సార్‌సీపీ నేతలతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పీఆర్కే మాట్లాడుతూ 1952 సంవత్సరంలో ప్రారంభించిన విశాలాంధ్ర దినపత్రిక నిత్యం ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ ప్రజలకు అండగా ఉంటుందన్నారు. అనంతరం జెట్టిపాలెం గ్రామానికి చెందిన మేకపోతుల శివారెడ్డి, మేకపోతుల ఈశ్వర్రెడ్డి తయారు చేయించిన 2023 వైఎస్సార్ సీపీ క్యాలెండర్ను కూడా వారు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మాజీ సభ్యుడు నవులూరి భాస్కరెడ్డి, వైఎస్సార్ సీపీ మండల యూత్ అధ్యక్షుడు గొట్టం చిన బ్రహ్మారెడ్డి, పార్టీ నేతలు చింతా శివారెడ్డి, పమ్మి సీతారామిరెడ్డి, సిద్దవటం కోటిరెడ్డి, పేరం బ్రహ్మారెడ్డి, గొట్టం భాస్కరెడ్డి, నవులూరి అశోక్ రెడ్డి తదతరులు పాల్గొన్నారు.

ఆత్మస్థైర్యాన్ని పెంపునకే సంక్రాంతి పోటీలు

విశాలాంధ్ర-గుంటూరు : విద్యార్థులు, మహిళల్లో ఆత్మస్థైర్యాన్ని పెంపొందించేందుకు సంక్రాంతి ఆటల పోటీలు నిర్వహించినట్లు ఏఐఎస్ఎఫ్ నగర కార్యదర్శి యశ్వంత్ అన్నారు. సంక్రాంతి సందర్భంగా ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్యల ఆధ్వర్యంలో స్థానిక అశోక్‌నగర్‌లో శనివారం విద్యార్థులు, మహిళలకు ఆటల, ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా క్రీడా ప్రాంతాన్ని ఏఐఎస్ఎఫ్ నగర అధ్యక్ష, కార్యదర్శులు జ్ఞానదీప్, యశ్వంత్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో కులమతాలకు అతీతంగా ప్రజల్ని ఐక్యం చేస్తూ నిజ మైన కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. శాఖ కార్యదర్శి రామచంద్రుడు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో భారత కమ్యూనిస్టు పార్టీ పోరాట కార్యక్రమాలే గాక మహిళల్లో, విద్యార్థుల్లో మనోధైర్యం నింపే కార్యక్రమాలు నిర్వహిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు ఆకిటి అనిల్ కుమార్, మాధగోని శ్రీనివాస్, గోపాల కృష్ణ, చేతరాసిపల్లి సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడా స్ఫూర్తికి పోటీలు దోహదం

విశాలాంధ్ర-శావల్యాపురం: యువతలో క్రీడా స్ఫూర్తిని నింపడానికి గ్రామీణ క్రీడా పోటీలు దోహదపడతాయని యువనాయకులు బొల్లా గిరిబాబు అన్నారు. మండలంలోని వేల్పూరు గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని లింగా అనిల్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి షటిల్ పోటీలను శనివారం ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతలో ప్రతిభా పాటవాలు వెలికి తీయడానికి పోటీలు ఉపయోగపడతాయని వివరించారు. సంక్రాంతి సందర్భంగా గ్రామీణ ప్రాంతాల్లో క్రీడా పోటీలు నిర్వహిస్తున్న లింగా అనిల్ యూత్ సభ్యులు అభినందనీయమన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిపి ముండ్లమూరి సుహాసిని అనిల్ కుమార్, సొసైటీ చైర్మన్ నాగులపాటి చెన్నయ్య, సర్పంచ్ రంతు శ్రీనివాసరావు, ఉపసర్పంచ్ మారారు రామయ్య, ఎంపిటిసి లింగా శ్రీనివాసరావు, వైయస్సార్ సిపి నాయకులు స్వర్ణాల వెంకట్రావు, తుమాటి కబ్బారావు, ముంద్రు సాంబయ్య, రాఘవరావు, గుత్తా నాగరాజు, నాగులపాటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

తైక్వాండోలో గురజాల విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-గురజాల: రాష్ట్ర టైక్వాండో ఛాంపియన్షిప్ జూనియర్, సబ్ జూనియర్ పోటీలలో గురజాలకు చెందిన పల్నాడు తైక్వాండో మార్షల్ ఆర్ట్ క్లబ్ విద్యార్థులు 8 మంది తమ ప్రతిభను ఘనపరిచి గోల్డ్, రజతం, కాంస్య పతకాలు సాధించినట్లు కోచ్ హనుమాన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 11వ తేదీన రేపల్లెలో జరిగిన పోటీలలో సబ్ జూనియర్ విభాగంలో సత్యసాయి, కత్తి ఆకాష్ గోల్డ్ మెడల్ సాధించారని కోచ్ తెలిపాడు. పథకాలు సాధించిన విద్యార్థులకు పట్టణంలోని పలువురు ప్రముఖులు అభినందనలు తెలిపారు.

చీకటి జీవో రద్దు చేయాల్సిందే..

జిల్లావ్యాప్తంగా జీవో1 ప్రతుల దహనం..

విశాలాంధ్ర-వినుకొండ: రాష్ట్ర ప్రభుత్వం నిరంకుశంగా తీసుకొచ్చిన జీవో నెంబర్ ఒకటిని రద్దు చేయాల్సిందేనని సీపీఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అఖిలపక్ష రాజకీయ పార్టీలు ప్రజాసంఘాలు ఇచ్చిన పిలుపుమేరకు వినుకొండ పట్టణంలోని శివయ్య స్తూపం సెంటర్లో శనివారం భోగిమంటల్లో జీవో ప్రతులను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యాన్ని తుంగలో తొక్కి తను చెప్పిందే వేదంగా నడవాలని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అనాలోచిత చర్యలతో నియంతృత్వ పోకడలతో జీవో నెంబర్ ఒకటి తీసుకొచ్చి ప్రతిపక్షాల గొంతు నొక్కాలని చూడటం అప్రజాస్వామికమని దీనిని రాష్ట్ర ప్రజలందరూ ముక్తకంఠంతో ఖండించాలని ఆయన పిలుపునిచ్చారు. జనసేన జిల్లా నాయకులు నిశంకర శ్రీనివాసరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని రాజ్యాంగం ఇచ్చిన హక్కులను కాలరాస్తున్నారని జీవో నెంబర్ ఒకటి రద్దు చేసుకునే వరకు అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో ఐక్యంగా పోరాటం సాగిస్తామని అన్నారు. టీడీపీ నాయకులు షేక్ జానీ మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగుతోందని, రాజకీయ పార్టీలన్నీ ఐక్యంగా పోరాడి జీవో రద్దయ్యే వరకు ముందుకు సాగాలన్నారు. సీపీఎం నాయకులు బొంకూరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నియంతృత్వం పోగడలను ప్రజా పోరాటాల ద్వారా తిప్పి కొడతామన్నారు. కాంగ్రెస్ నాయకులు ఆర్కే నాయుడు మాట్లాడుతూ ప్రజా పోరాటాల ద్వారా జీవో రద్దు అయ్యే వరకు తమ పార్టీ మద్దతునిస్తుందని తెలిపారు. సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఉలవలపూడి రాము మాట్లాడుతూ అఖిలపక్ష పార్టీలన్నీ ఐక్యంగా పోరాటాలు చేసి ముఖ్యమంత్రి నియంత పోకడలు మానుకునే వరకు పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో పలు పార్టీల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు ఏ పవన్ కుమార్, షేక్ మస్తాన్, సాంబయ్య, రమణయ్య, మాల మహానాడు ఎమ్మార్పీఎస్ నాయకులు దుగ్గిపోగు విజయ్, మల్లికార్జున, వెంకటప్పయ్య, ముని వెంకటేశ్వర్లు, రంజాన్ బి, శివాజీ చిరంజీవి సోమిశెట్టి వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-చిలకలూరిపేట: ప్రజాసామ్య హక్కులను హరించి వేస్తూ, రాష్ట్రంలో నియంతృత్వ పాలన కొనసాగుతోందని అఖిలపక్ష రాజకీయ, ప్రజా సంఘాల నాయకులు విమర్శించారు. భోగి సందర్భంగా శనివారం సీపీఐ కార్యాలయం ఎదుట రాష్ట్ర ప్రభుత్వం విడదల చేసిన జీవో నంబర్ 1 ప్రతులను భోగిమంటల్లో వేసి దగ్ధం చేశారు. కార్యక్రమానికి కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి, అఖిల పక్ష రాజకీయ, ప్రజాసంఘాల జేఏసీ కన్వీనర్ ఎం.రాధాకృష్ణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ గత సంప్రదాయాలకు భిన్నంగా జగన్ ప్రభుత్వం జీవో నంబరు1 జారీజేసి ప్రతిపక్షాలను, ప్రజాసంఘాల ప్రజాస్వామ్య హక్కులను కాలరాసేందుకు ప్రయత్నించిందని ధ్వజమెత్తారు. ఆనందంగా ఉండాల్సిన పండగవేళ ప్రజలు నిరాశతో ఉన్నారని, రాష్ట్రంలో వ్యవస్థలన్నీ అవినీతిమయం అయ్యాయని ఆరోపించారు. ప్రతిపక్షాలు ప్రభుత్వ తప్పులను ఎత్తిచూపుతూ ప్రజల్లోకి వెళుతుండడంతో అది చూసి ఓర్చుకోలేని వైసీపీ ప్రభుత్వం చీకటి జీవోను విడుదల చేసి ఎమర్జెన్సీ పాలనను కొనసాగిస్తుందని విమర్శించారు. జీవోను ఉపసంహరించుకొనేవరకు ప్రతిపక్ష పార్టీలు, ప్రజాసంఘాలు ఐక్యంగా పోరాడతామని తెలిపారు. కార్యక్రమంలో సీపీఐ ఏరియా కార్యదర్శి నాగభైరు రామసుబ్బాయమ్మ, ఏఐటీయూసీ ఏరియా కార్యదర్శి పేలూరి రామారావు, టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ షేక్ కరిముల్లా, రాష్ట్ర పార్టీ కార్యదర్శి ఇనగంటి జగదీష్, తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి జరినా సుల్తానా, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ప్రసన్నకుమార్, సీపీఎం పట్టణ కార్యదర్శి పేరుబోయిన వెంకటేశ్వర్లు, జనసేన నాయకులు తోట రాజారమేష్, నవతరం పార్టీ అధ్యక్షుడు రావు సుబ్రమణ్యం, లోక్‌సత్తా పార్టీ నాయకుడు మాదాసు భానుప్రసాద్, జనక్రాంతి పార్టీ అధ్యక్షుడు షేక్ గౌస్, సీమాంధ్రసాధన సమితి నాయకులు షేక్ అల్లాబక్షు, సీపీఐ నాయకులు నాయుడు శివకుమార్, గాత్రం భగత్‌సింగ్, స్టాలిన్, ఆరాధ్యుల రామకృష్ణ, బొంతా భగత్ సింగ్, చౌటుపల్లి నాగేశ్వరరావు, తన్నీరు వెంకటశ్వర్లు, ముసాబోయిన వెంకటేశ్వర్లు, మహిళా సమైఖ్య పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు శివలీల, లలితకుమారి, జి సుబ్బాయమ్మ, టి నరసింహ, టీడీపీ నాయకులు షేక్ అజారుద్దీన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు భాష, కె కోటేశ్వరరావు, అన్నపురెడ్డి ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

పిడుగురాళ్ల: పట్టణంలోని టీడీపీ కార్యాలయం రహదారి వద్ద నాయకులు భోగీ మంటల్లో జీవో నెం.1 ప్రతులను వేసి దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సైకో పోవాలి సైకిల్ రావాలి అంటూ పెద్దఎత్తున నినాదాలు చేస్తూ నిరసన తెలియచేశారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ "రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తూ ప్రతిపక్షాల గొంతు నొక్కేందుకు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం నియంత పాలన కొనసాగిస్తుందన్నారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో పేదలు ఆనందంగా పండుగలు జరుపుకోవాలని పండుగ కానుకలు ఇచ్చి, ఆడపిల్లల పెళ్లిళ్లకు పెళ్లి కానుకలు ఇస్తే పేద మధ్యతరగతి వాళ్ళు ఆనందంగా జీవించారన్నారు. నేడు ఈ ప్రభుత్వంలో అవేమీ లేకుండా ఎక్కడ చూసినా దాడులు అస్తవ్యస్త పాలనతో ప్రజలందరూ ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అని అల్లాడిపోతున్నారని అన్నారు. ఈ ప్రభుత్వానికి వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని కోరారు.

విశాలాంధ్ర-వినుకొండ: రాష్ట్ర టీడీపీ ఇచ్చిన పిలుపుమేరకు పలనాడు జిల్లా అధ్యక్షులు జీవీ ఆంజనేయులు ఆదేశాల మేరకు ఈరోజు వినుకొండ పట్టణ టీడీపీ అధ్యక్షులు పీవీ సురేష్ బాబు ఆధ్వర్యంలో శివయ్య స్తూపం సెంటర్‌లో జీఓ నెంబర్ కాపీలను బోగి మంటల్లో వేసి దగ్ధం చేశారు. ఈ సందర్భంగా పలు పార్టీ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను పట్టి పీడిస్తూ నియంతలా ప్రజాగ్రహ నిర్ణయాలు తీసుకుంటుందని అన్నారు. ప్రజలకు అండగా నిలుస్తూ పోరాడుతున్న టీడీపీ, ప్రతిపక్షాలను అణిచివేయాలనే దురుద్దేశంతో తెచ్చిన చీకటి జీవోను వెంటనే వైసీపీ ప్రభుత్వం రద్దు చేయాలనీ రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి పెమ్మసాని నాగేశ్వరరావు, రాష్ట్ర టీడీపీ కార్యదర్శి షమీంఖాన్ డిమాండ్ చేశారు. మూడున్నరేళ్లుగా వైసీపీ ప్రభుత్వం నిరంకుశంగా పాలన సాగిస్తోందన్నారు. ఈ అక్రమ చీకటి జీవోను తక్షణమే ప్రభుత్వం రద్దు చేయాలనీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు గన్నమనేని వెంకయ్య, వంకాయల పాటి పేరయ్య, సౌదాగర్ జానీ భాష, ముత్తినేని ఏడుకొండలు, పత్తి పూర్ణచంద్ర రావు, ఆకు మల్ల కాసిం, కర్నాటి వెంకటరెడ్డి, చల్లా ప్రసాదు, అజీజు, తిప్పిశెట్టి వెంకటేశ్వర్లు, పొట్లూరి సైదారావు, గడిపాడి విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

చీకటి జీఓ రద్దు చేసేవరకూ పోరాటం

విశాలాంధ్ర-భట్టిప్రోలు : ప్రజాస్వామ్యబద్ధంగా ప్రభుత్వాలు చేస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రశ్నించే గొంతుకులను నులిమెసేందుకు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం జారీ చేసిన చీకటి జీఓని రద్దు చేసే వరకు ప్రజాపోరాటలను కొనసాగిస్తామని సీపీఐ రాష్ట్ర కమిటీ నాయకులు పి.నాగాంజనేయులు, బాపట్ల జిల్లా కమిటీ సభ్యులు గొట్టుముక్కల బాలాజీల హెచ్చరించారు. సీపీఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు శనివారం ఉదయం భట్టిప్రోలు సీపీఐ కార్యాలయం వద్ద సీపీఐ వేమూరు నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో వేసిన భోగి మంటల్లో చీకటి జీఓ 1 ప్రతులను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించిన భావ వ్యక్తీకరణ స్వేచ్ఛ రాష్ట్ర ప్రభుత్వం చీకటి జీఓలను విడుదల చేసి ప్రజల హక్కులను కాలరాస్తుందని ఆరోపించారు. పాలక ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసనగా సీపీఐ నిర్వహించే పోరాటాల్లో ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వేమూరు నియోజకవర్గం కార్యదర్శి బందారు శ్రీనివాసరావు, ఓబులశెట్టి రమేష్, టి. రాఘురాం ప్రసాద్, ఎఐటియుసి నాయకులు దాసరి నాంచారయ్య, శ్రీనివాసరావు, ముద్దు కృష్ణ, గౌస్, నాగరాజు, అమృషి, కె. సత్యనారాయణ, ఎఐఎస్ఎఫ్ మాజీ అధ్యక్షురాలు జి. దుర్గ, జమున తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య విలువలను కాలరాసే ప్రయత్నం

విశాలాంధ్ర-కారెంపూడి : ప్రజాస్వామ్య విలువలను కాలరాసేందుకే జీఓ నెం.1ను ప్రభుత్వం తెరపైకి తీసుకువచ్చిందని సీపీఐ ఏరియా కార్యదర్శి మేకపోతు శ్రీనివాసరెడ్డి, మండల కార్యదర్శి షేక్ సైదా అన్నారు. భారత కమ్యూనిస్ట్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఆదినారాయణ స్థూపం వద్ద ఏర్పాటు చేసిన భోగి మంటలలో జీవో నెం.1 ప్రతులను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయ పార్టీలు సభలు, సమావేశాలు నిర్వహించుకునే హక్కులను హరించేందుకు ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుందన్నారు. మండల సహాయ కార్యదర్శి కూరాకుల వెంకట శివయ్య, పట్టణ కార్యదర్శి సూరె హనుమంతరావు, ఒప్పిచర్ల కార్యదర్శి ఇందూరు శ్రీనివాసరావు, సుభాని, నూనె వెంకటేశ్వర్లు, జింకల రమణ, నక్క పార్వతమ్మ, చల్లా చెన్నయ్య, చౌక నాగేశ్వరరావు, గాలం శ్రీను, మణిదీప్, పేరయ్య తదితరులు పాల్గొన్నారు.

చీకటి జీఓలకు చరమగీతం త్వరలోనే

విశాలాంధ్ర-పెదకూరపాడు రూరల్ : రాష్ట్ర ప్రభుత్వం జీఓ నెం.1 తీసుకువచ్చి ప్రతిపక్ష పార్టీలని గొంతు నొక్కే చర్య ఈ జీఓ ద్వారా చేపట్టిందని పెదకూరపాడు నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి మునుగోటి శ్రీనివాసరావు అన్నారు. మండల పరిధిలోని 75 తాళ్లూరులో భోగి పండుగ పురస్కరించుకుని జిల్లా సీపీఐ పిలుపు మేరకు చీకటి జీఓ కాగితాలను దగ్ధం చేసారు. బ్రిటిష్ కాలం నాటి 1861 చట్టాన్ని కార్మిక ప్రజా హక్కుల్ని నడిరోడ్డు మీద చెప్పుకోవడానికి వీలు లేకుండా అరెస్టులు చేయడానికి వెలుగులోకి తెచ్చిందని సీఎం జగన్‌మోహన్ రెడ్డి అణచివేత విధానాన్ని ప్రజలు ఖండించాలని అన్నారు. ఉద్యోగ, కార్మిక, రైతాంగ, ప్రజా హక్కుల దుర్వినియోగం చేస్తున్న ప్రభుత్వం తెచ్చిన జీవోను వెంటనే రద్దు చేయాలని కోరారు. ప్రజాస్వామ్య దేశంలో అంబేద్కర్ రచించిన రాజ్యాంగ ప్రకారం ప్రతి పౌరుడికి ప్రతి పార్టీకి స్వేచ్ఛ స్వాతంత్రం ఎంతో అవసరమని ఇలాంటి చీకటి చట్టాల ద్వారా ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా ఈనాటి ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో శేషయ్య, పండు, గాయత్రి, తేజా, త్రిశాత్ తదితరులు పాల్గొన్నారు.

బుద్దిష్టు సొసైటీ ఆఫ్ ఇండియా జిల్లా ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ శ్రీనివాసరావు

విశాలాంధ్ర-గుంటూరు : బుద్ధిష్టు సొసైటీ ఆఫ్ ఇండియా(బీఎస్ఐ) గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ మెండెం శ్రీనివాసరావు ఎన్నికయ్యారు. స్థానిక అరండల్‌పేటలోని ఎస్సీ, ఎస్టీ రైల్వే అసోసియేషన్ కార్యాలయంలో బీఎస్ఐ రాష్ట్ర అధ్యక్షులు హరిబాబు అధ్యక్షతన శనివారం జరిగిన సమావేశంలో ఆయనను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కోటేశ్వరరావు, సీనియర్ అడ్వకేట్ సునీల్ కుమార్, గుంటూరు జిల్లా బహుజన్ సమాజ్ పార్టీ అధ్యక్షులు బొంత నాగేశ్వరరావు, బీఎస్పీ సీనియర్ నాయకులు, గుంటూరు తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జ్ మణికుమార్, పశ్చిమ నియోజకవర్గ ఇన్‌చార్జ్ సీహెచ్ వాసు, చరబండ రాజు, మాణిక్యరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ మెండెం శ్రీనివాసరావు మాట్లాడుతూ బౌద్ధమతం నైతికతపై ఆధారపడి నిర్మించిన మతమని, నైతికత ఈ మతంలో అంతర్భాగమని అన్నారు.

ప్రజలందరినీ సమైక్యంగా ఉంచే పండుగ 'సంక్రాంతి'

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ప్రజలందరినీ సమైక్యంగా ఉండే పండుగ 'సంక్రాంతి' పండుగ అని ప్రముఖ మధుమేహ వ్యాధి నిపుణులు డాక్టర్ రామ్ కుమార్ అన్నారు. స్థానిక అవగాహన సంస్థ కార్యాలయంలో సంక్రాంతి వేడుకలు ఆసాంతం హుషారుపరిచేలా ఉత్సాహం నింపేలా జరిగాయి. ఈ సందర్భంగా డాక్టర్ రామ్‌కుమార్ మాట్లాడుతూ మనం జరుపుకునే పండుగలన్నీ ఏదో ఒక దైవానికి సంబంధించినవేనని, సంక్రాంతి పండుగ మాత్రం పంటల పండుగ అని అన్నారు. ఈ పండుగకు మూలపురుషుడు రైతన్న అని తెలియజేశారు. సంక్రాంతి కేవలం ఒక సాంప్రదాయం కాదని, అది ఓ జీవన విధానమన్నారు. వర్షాకాలం ముగిసి పంట చేతికి వచ్చే సమయంలో జరుపుకునే సంబరమని కొనియాడారు. ప్రముఖ సంగీత విద్వాంసులు ఆర్‌పీఎల్ నరసింహారావు మాట్లాడుతూ మూడు రోజుల వ్యక్తిత్వ వికాస మేళవింపు సంక్రాంతి అని అన్నారు. సంక్రాంతితో ముడిపడి ఉన్న ప్రతి ఆచారంలోనూ ఎంతో కొంత నీతిబోధ ఉంటుందన్నారు.

జగనన్న ఇళ్లకు రూ.ఐదు లక్షలు ఇచ్చేవరకూ పోరాటం: మారుతి

విశాలాంధ్ర-నరసరావుపేట: ప్రభుత్వం జగనన్న ఇళ్ల లబ్ధిదారులకు ఇస్తున్న లక్షా 80 వేలు గృహ నిర్మాణానికి చాలవని, ఒక్కొక్కరికి ఐదు లక్షల రూపాయలు చొప్పున ఇవ్వాలని సీపీఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పల్నాడు జిల్లా సీపీఐ కార్యాల యంలో శనివారం సీపీఐ పోరుబాట గోడ ప్రతులను విడుదల చేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పేదలందరికీ 30 లక్షలు ఇళ్ల స్థలాలు పంపిణీ చేస్తానని మొదటి విడత 15 లక్షల ఇళ్లు, రెండో విడత 15 లక్షల గృహాలను ప్రభుత్వమే ఉచి తంగా నిర్మించి ఇస్తామని ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను తుంగలో తొక్కి జగనన్న ఇళ్ల లబ్ధిదారులకు ఒక సెంటు స్థలంలోనే లక్షా 80 వేలు మాత్రమే ఇచ్చి పూర్తి గృహాల నిర్మాణం చేసుకోవా లని, లేని ఎడల మీ పేర్లు తొలగిస్తామని లబ్ధిదారు లను రాష్ట్ర ప్రభుత్వం బెదిరిస్తుందని ఇది తప్పుడు విధానమని అన్నారు. ప్రజలకు వాగ్దానం ఇచ్చిన మేరకు గృహాలను ఉచితంగా రాష్ట్ర ప్రభుత్వమే నిర్మించి ఇవ్వాలని లేదా ఒక్కొక్క లబ్ధిదారునికి ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని మారుతి వరప్రసాద్ అన్నారు. అలాగే రాష్ట్రంలో ఉన్న టిడ్కో గృహాలను తక్షణమే లబ్ధిదారులకు వెంటనే పంపిణీ చేయాలని, పట్టణాలలో రెండు సెంట్లు గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు పేద ప్రజలకు పట్టాలు ఇచ్చి ఉచితంగా గృహాలు నిర్మించి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానం నెరవేర్చే వరకు జగనన్న ఇళ్ల లబ్ధిదారులకు ఐదు లక్షలు పంపిణీ చేసేవరకు సిపిఐ దీర్ఘకాలిక పోరాటాన్ని తీసుకుందని జనవరి 30వ తేదీ వరకు లబ్ధిదారులను కలిసి అర్జీలు స్వీకరించటం, రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించడం, కరపత్రాలు పంపిణీ చేయడం ఫిబ్రవరి 6వ తేదీన కలెక్టరేట్ల వద్ద ధర్నాలు నిర్వహించడం, ఫిబ్రవరి 22న చలో విజయవాడ నిర్వహించి తీరుతామని ఈ పోరాటానికి వేలాదిగా ప్రజలను లబ్ధిదారులను సమీకరిస్తామని ఈ సందర్భంగా మారుతి అన్నారు. ఈ పోరాటానికి ప్రజలందరూ సహకరించి మద్దతు తెలియజేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు మాట్లాడుతూ ప్రజలకు లబ్ధి చేకూరే విధంగా సిపిఐ తీసుకున్న దీర్ఘకాలిక పోరాటానికి ప్రజలందరూ మద్దతు తెలిపి పోరాటంలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి వైదన వెంకట్, ఏఐటియుసి నాయకులు ఉప్పలపాటి రంగయ్య, ప్రజానాట్యమండలి నాయకులు షేక్ చిన్న జాను సైదా, సుబ్బారావు రామారావు తదితరులు పాల్గొన్నారు.

టిడ్కో ఇళ్లు ఇవ్వాలి.. జగనన్న ఇళ్లకు రూ.5 లక్షలు ఇవ్వాలి..

పల్నాడు జిల్లా సీపీఐ కార్యదర్శి మారుతీవరప్రసాద్

విశాలాంధ్ర-పెదకూరపాడు రూరల్ : టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు ఇవ్వాలని జగనన్న కాలనీ ఇళ్ల నిర్మాణా నికి రూ.5 లక్షలు మంజూరు చేయాలని పల్నాడు జిల్లా సీపీఐ కార్యదర్శి ఏ.మారుతి వరప్రసాద్ అన్నారు. మండల పరిధిలోని 75 తాళ్లూరు సీపీఐ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 17నుంచి 30వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాంతాలలో లబ్ధిదారులను కలిసి సంత కాలు స్వీకరించాలని గత ప్రభుత్వం హయాంలో లక్షల కోట్లు ఖర్చు చేసి కట్టిన టిడ్కో గృహాల పనులు కేవలం 10 శాతం మాత్రమే మిగిలి ఉన్నాయని ఆ పనులు పూర్తి చేసి లబ్ధిదారులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా జగనన్న కాలనీ ఇల్లు నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే రూ.1.80 లక్షలు ఏమాత్రం సరిపోవని కనీసం రూ.5 లక్షలు చొప్పున ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ నేపథ్యంలో సీపీఐ, ప్రజా సంఘాలు ఆధ్వర్యంలో జగ నన్న లబ్ధిదారులను టిడ్కో ఇళ్ళు లబ్ధిదారులను కలవనున్నట్లు తెలిపారు. ఈ నెల 17వ తేది నుంచి సంతకాలు సేకరిస్తామని ఫిబ్రవరి 6న అన్ని మండల కేంద్రాలలో తహశీల్దార్లకు వినతిపత్రాలు అందజేస్తామని తెలిపారు. అలాగే ఫిబ్రవరి 22వ తేదీ లోపు మండల నియోజకవర్గ జిల్లా స్థాయిలో సదస్సులు నిర్వహించి 22వ తేదీన విజయవాడలో రాష్ట్రస్థాయి సదస్సు నిర్వహి స్తామని వివరించారు. ఆయా కార్యక్రమాల్లో లబ్ధిదారులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

హైకోర్టు తీర్పు రాష్ట్ర ప్రభుత్వానికి చెంప పెట్టు

జీవో నెంబర్ 1ని సస్పెండ్ చేస్తూ హైకోర్టు ఇచ్చిన తీర్పు రాష్ట్ర ప్రభుత్వానికి చెంపపెట్టు అని మారుతి వరప్రసాద్ అన్నారు. ప్రజాస్వామ్యాన్ని కూని చేసే బ్రిటిష్ కాలం నాటి చట్టాలను జీవో 1 రూపంలో తీసుకువచ్చిన ప్రభు త్వంపై రాష్ట్రవ్యాప్తంగా వ్యతిరేకత ఏర్పడిందన్నారు. అయితే జీవో నెంబర్1ని సస్పెండ్ చేస్తూ హైకోర్టు సంచలన నిర్ణయాన్ని ప్రకటించిందన్నారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ జీవో నంబర్ 1ని సవాల్ చేస్తూ దాఖలు చేసిన పిటీషన్‌పై విచారణ చేపట్టిన హైకోర్టు ఈ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసిందని తెలిపారు. జీవో నిబంధనలకు విరుద్ధంగా ఉందని అభిప్రాయపడిన హైకోర్టు ఈనెల 20వ తేదీలోగా కౌంటర్ దాఖలు చేయా లని ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేస్తూ తదుపరి విచారణను ఈనెల 20వ తేదీన వాయిదా వేయడం శుభపరి ణామమని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తీరు మార్చుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అవలం బిస్తున్న ప్రజా, రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటిస్తూ సీపీఐ చేస్తున్న పోరాటాలలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెదకూరపాడు నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి మునగోటి శ్రీనివాసరావు, పల్నాడు జిల్లా ప్రజానాట్య మండలి నాయకులు షేక్ సైదా, ఏఐటీయూసీ జిల్లా నాయకులు వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

పేటలో కోలాహలంగా సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర-నరసరావుపేట: పల్నాడు జిల్లాలో సంక్రాంతి సంబరాలు అట్టహాసంగా కొనసాగుతున్నాయి. జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి, నరసరావుపేట నియోజకవర్గ శాసన సభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి శనివారం నరసరావుపేట పట్టణంలోని బ్రహ్మానంద రెడ్డి కాంప్లెక్స్ ఆవరణలో జరిగిన భోగి మంటలు, వేడుక కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచి, సంప్రదాయ బద్ధంగా పాల్గొన్నారు. పట్టణంలోని డీ.ఎస్.ఏ స్టేడియంలో జరుగుతున్న వేడుకలకు ముఖ్య అతిథులుగా కలెక్టర్ శివశంకర్, ఎమ్మెల్యే గోపిరెడ్డి హాజరయ్యారు. కార్యక్రమ నిర్వహణ సమన్వయకర్త, డీఆర్డీఏ పీడీ బాలు నాయక్, పలువురు జిల్లా అధికారులు అతిథులకు స్వాగతం పలికారు. జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించి, ఐసిడిఎస్ ప్రాజెక్టు ఏర్పాటు చేసిన చిన్నారులకు భోగి పండ్లు (రేగి పండ్లు) పోసే కార్యక్రమంలో పాల్గొని ఆశీర్వచనాలను అందజేశారు. కలెక్టర్ కుటుంబ సభ్యులు, జిల్లా రెవిన్యూ అధికారి వినాయకం, ఉద్యాన శాఖ అధికారి బి.జే.బెన్నీ, వ్యవసాయ శాఖ జిల్లా అధికారి మురళి, ఆయా శాఖల అధికారులు, మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.

పల్లెకోనలో జోరుగా కోడి పందాలు

విశాలాంధ్ర-భట్టిప్రోలు : సంక్రాంతి పండుగను పురస్కరించుకుని మండలంలోని పల్లెకోన - రాచూరు రహదారి మార్గంలోని పల్లెకోన గ్రామంలో గత రెండు రోజులుగా కోడి పందాలు, పేకాట, గుండాటలు జోరుగా సాగుతున్నాయి. కోడి పందాలు, పేకాట నిర్వహనకు అధికార పార్టీ నాయకులు పకడ్బందీ ఏర్పాట్లు చేయడంతో పందెం రాయుళ్ళు, జూదర్లు పల్లెకోన గ్రామానికి తరలివస్తున్నారు. ఉమ్మడి గుంటూరు, కృష్ణా, ప్రకాశం జిల్లాల నుంచే కాక విశాఖపట్నం, రాజమండ్రి పట్టణాల నుంచి కూడా పందెం రాయుళ్ళు పల్లెకోన గ్రామానికి వస్తున్నారు. కోడి పందాలు బరులు, జూదం లోన బయట, గుండాటల్లో లక్షలాది రూపాయలు నగదు చేతులు మారుతుంది. లోన బయట, నంబరు గేము, గుండాటల్లో డబ్బులు పోగొట్టుకుంటున్న యువకులు ఫ్లడ్ లైట్ల వెలుగుల్లో కూడా కొనసాగుతున్న కోడి పందాలు. అటు వైపు పోలీసులు, అధికారులు కన్నెత్తి చూడడంలేదని పలువురు అంటున్నారు. కోడిపందాలను తిలకించేందుకు ప్రజలు భారీగా తరలివస్తున్నారు. మరో రెండు రోజుల పాటు కోడి పందాలు జరుగుతాయని బహిరంగంగానే నిర్వాహకులు ప్రచారం చేస్తున్నారు. శనివారం రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ మేరుగ నాగార్జు నతో పాటు మండల, గ్రామ స్థాయి ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పల్లెకోనలో జరుగుతున్న కోడి పందాలను తిలకించేందుకు విచ్చేశారు.

CHANGE OF NAME

I, **MOHAMMED MUNEERAHAMED** S/o. **MOHAMMAD MAQBOOL JANI**, R/o. Flat No.204, AB Towers Apartments, APJ Abdul Kalam Road, Inner Ring Road, Agathavarapadu, Guntur District, Guntur -522509, A.P. My Son's Name have changed from **MOHAMMED MAAHIN AHAMAD** (Old Name) to **MOHAMMED MAAHIN AHAMED** (New Name). Hereafter my son's name known as **MOHAMMED MAAHIN AHAMED.**

CHANGE OF NAME

I, **MOHAMMED MUNEERAHAMED** S/o. **MOHAMMAD MAQBOOL JANI**, R/o. Flat No.204, AB Towers Apartments, APJ Abdul Kalam Road, Inner Ring Road, Agathavarapadu, Guntur District, Guntur - 522509, A.P. My Son's Name have changed from **MOHAMMED MANSOOR AHAMAD** (Old Name) to **MOHAMMED MANSOOR AHAMED** (New Name). Hereafter my son's name known as **MOHAMMED MANSOOR AHAMED.**

CHANGE OF NAME

I, **MOHAMMED MUNEERAHAMED** S/o. **MOHAMMAD MAQBOOL JANI**, R/o. Flat No.204, AB Towers Apartments, APJ Abdul Kalam Road, Inner Ring Road, Agathavarapadu, Guntur District, Guntur - 522509, A.P. My Name have changed from **MOHAMMED MUNEER AHAMAD** (Old Name) to **MOHAMMED MUNEER AHAMED** (New Name). Hereafter my name known as **MOHAMMED MUNEER AHAMED.**